# Ganeshapancharatnam - గణేశపఞ్చరత్నమ్

| | Meaning |
|---|---|
| ముదా కరాత్తమోదకం సదా విముక్తిసాధకం<br>కలాధరావతంసకం విలాసిలోకరక్షకమ్\|<br>అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం<br>నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్\|\| 1 | సంతోషముతో ఉండ్రాళ్లు పట్టుకున్నవాడు, ఎల్లప్పుడూ మోక్షమిచ్చువాడు, అనాథలకు దిక్కైనవాడు, చంద్రుని తలపై అలంకరించుకున్నవాడు, విలసిల్లులోకములను రక్షించువాడు,గజాసురుని సంహరించినవాడు, భక్తుల పాపములను వెంటనేపోగొట్టువాడు అగు వినాయకుని నమస్కరించుచున్నాను. |
| నతేతరాతిభీకరం నవోదితార్కభాస్వరం<br>నమత్సురారినిర్జరం నతాధికాపదుద్ధరం \|<br>సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం<br>మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరన్తరమ్ \|\| 2 | నమస్కరించని వారికి అతి భయంకరుడు, ఉదయించిన సూర్యుడువలే ప్రకాశించువాడు, రాక్షసులను, దేవతలను తన అధీనములోనుంచుకొన్నవాడు, నమస్కరించువారిని ఆపదల నుండిఉద్ధరించువాడు, దేవతలకు రాజు, నిధులకధిపతి, గజేశ్వరుడు,ప్రమథ గణములకు నాయకుడు, ఐశ్వర్య సంపన్నుడు,పరాత్పరుడు అగు వినాయకుని ఎల్లప్పుడూ ఆశ్రయించుచున్నాను. |
| సమస్తలోక శంకరం నిరస్తదైత్యకుంజరం<br>దరేతరోదరం వరం వరేభవక్త్రమక్షరమ్\|<br>కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం<br>మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్\|\| 3 | సమస్తలోకములకు మేలు చేయువాడు, మదించిన ఏనుగులవంటి రాక్షసులను సంహరించిన వాడు, పెద్దబొజ్జ కలవాడు,శ్రేష్ఠుడు, గజముఖుడు, నాశములేనివాడు, దయదలచువాడు,సహనవంతుడు, సంతోషమునకు స్థానమైన వాడు, కీర్తికలిగించువాడు, నమస్కరించు వారికి మంచి మనస్సునిచ్చువాడు,ప్రకాశించు వాడు అగు వినాయకుని నమస్కరించుచున్నాను. |

| | |
|---|---|
| అకిఞ్చనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం<br>పురారి పూర్వనన్దనం సూరారిగర్వ చర్వణమ్\|\|<br><br>ప్రపంచనాశభీషణం ధనఞ్జయాది భూషణం<br>కపోలదానవారణం భజే పురాణవారణమ్\|\| 4 | దరిద్రుల బాధలను తొలగించువాడు, వేదవాక్కులకుని లయమైనవాడు, శివుని పెద్ద కుమారుడు, రాక్షసుల గర్వమునుఅణగదొక్కువాడు, ప్రళయకాల భయంకరుడు, అగ్ని మొదలగుదేవతలకు అలంకారమైన వాడు, చెంపలపై మద జలము కారుచున్నవాడు అగు గజాననుని సేవించుచున్నాను. |
| నితాన్తకాన్తదన్తకాన్తిమన్తకాన్తకాత్మజం<br>అచిన్త్యరూపమన్త్యహీనమన్తరాయకృన్తనమ్\|\|<br><br>హృదన్తరే నిరన్తరం వసన్తమేవ యోగినాం<br>తమేకదన్తమేవ తం విచిన్తయామి సన్తతమ్\|\| 5 | తళతళలాడు దంతమున్న వాడు, యముని కూడఅంతమొందించు శివునకు పుత్రుడు, ఊహాకందని రూపము కలవాడు, అంతము లేనివాడు, విఘ్నములను భేదించువాడు అగు ఏకదంతుని ఎల్లప్పుడు ధ్యానించుచున్నాను. |
| మహాగణేశపఞ్చరత్నమాదరేణయోంన్వహం<br>ప్రజల్పతి ప్రభాతకే హృదిస్మరన్గణేశ్వరమ్\|<br><br>అరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతాం<br>సమాహితాయురష్టభూతిమభ్యుపైతిసోంచిరాత్\|\|6 | ప్రతిదినమూ ప్రాత:కాలమునందు గణేశ్వరుని హృదయములోస్మరించుచూ ఎవడు భక్తితో ఈ గణేశ పంచరత్న స్తోత్రమును పఠించునో అతడు ఆరోగ్యమును, నిర్దోషత్వమును, మంచి విద్యను,చక్కని సంతానమును పొంది చిరాయువై శీఘ్రముగనేఅష్టైశ్వర్యములను పొందును. |